# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

బుధవారం 10 జూలై 2024 | పేజీలు : 11


## రసాబాసాగా పీర్జాదిగూడ సర్వసభ్య సమావేశం



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 09): మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో సర్వసభ్య మిగతా 2లో

- వాడి వేడి గా సర్వసభ్య సమావేశం
- హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- మధ్యలోనే వాయిదా వేసిన మేయర్ జక్కా
- కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ కార్పోరేటర్ల మాటల యుద్ధం
- కొన్ని తీర్మానాలు ఆమోదమైనవి : మేయర్ జక్క వెంకట్ రెడ్డి వెల్లడి

### ఆమనగల్లు మున్సిపాలిటీలో...

# ప్రజారోగ్యం గాలికి..!

## జనం సమస్యలను పట్టించుకోని కమీషనర్.!



- గుర్రం గుట్టకాలనీలో ప్రణాళికలకు తిలోదకాలిచ్చిన అధికారులు
- ఇండ్లకంటే ఎత్తులో సీసీ రోడ్డు నిర్మాణం
- తద్వార బురదమయంగా అంతర్గత రోడ్లు
- వర్షపునీరు నిల్వతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- ఇళ్లమధ్యలో ఊర పందుల స్వైరవిహారం
- అది చాలదన్నట్లు పెల్లబుకుతున్న దోమలు
- అంటువ్యాధుల భయంతో అల్లాడుతున్న కాలనీవాసులు
- సమస్య పరిష్కారం కోసం స్థానికులెన్ని విన్నపాలు చేసినా...
- పట్టించుకోని స్థానిక మున్సిపల్ అధికారులు
- ఉన్నతాధికారులు స్పందించాలని వేడుకోలు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 09) : ఆమనగల్లు మున్సిపాలిటిలో ప్రజారోగ్యం పూర్తిగా గాలికి వదిలేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులోకి వచ్చే గుర్రం గుట్ట కాలనీలో సమస్యలు తిష్టవేసి స్థానికులను తీవ్ర వేదనకు గురిచేస్తున్నవి. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందినవారే అధికంగా నివాసముంటున్న ఈ కాలనీలో మున్సిపాలిటికి యేటా వేల రూపాయలు పన్నుల రూపంలో చెల్లిస్తున్నాగాని మున్సిపల్ అధికారులు మాత్రం ఈ కాలనీవాసులకు కనీస మౌళికవసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో మేజర్ గ్రామ పంచాయతిగా వున్న ఆమనగల్లులో అప్పటి సర్పంచ్ గుర్రం కరుణ శ్రీకేశవులు ఆధ్వర్యంలో నిర్మించిన అంతర్గత డ్రైనేజీలు మినహా... మున్సిపాలిటిగా రూపాంతరం చెందిన అనం తరం ఈ కాలనీ మొత్తం మీద గత యేడాది కేవలం ఒకే ఒక్క సీసీ రోడ్డును నిర్మించారు. అదికూడ అంతకు ముందే నిర్మించి ఉన్న ఇండ్లకు మించి ఎత్తులో ప్రణాళికల లేమితో లోపభూయిష్టంగా నిర్మించారు. దీంతో మిగతా 2లో

## క్రీడల్లో రాణిస్తే... జాతీయ స్థాయిలో గుర్తింపు

- యువకులకు షాబాద్ సీఐ కాంతారెడ్డి ప్రోత్సాహం
- జై భీమ్ కాలనీ యువతకు వాలీబాల్ కిట్లు అందజేత

2లో

### పార్టీల పేరుతో...

## అర్ధ నగ్న ముజ్రా డాన్సులు

- దాడి చేసి అడ్డుకున్న ఎస్ఓటి పోలీసులు
- నిర్వాహకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు



మొయినాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 09) : అర్ధరాత్రి అమ్మాయిలు, అబ్బాయిలు అర్ధ నగ్న నృత్యాలు చేస్తు సంస్కృతీ సంప్రదాయాలను మంటగలుపుతున్న ఓ ఫామ్ హౌస్‌పై ఎస్ఓటి పోలీసులు దాడి చేశారు. ముజ్రా పార్టీ పేరుతో జరుగుతున్న తతంగాన్ని వారు భగ్నం చేశారు. ఆరుమంది పురుషులతోపాటు నలుగురు అమ్మాయిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నగర శివారు ప్రాంతమైన మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామ సమీపంలో నజీబ్ నగర్ రెవెన్యూ పరిధిలో సోమవారం అర్ధరాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదుకు చెందిన రెహమాన్ సిద్ధ చౌహన్ ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నారు. అతని భార్య ఆర్కెస్ట్రా సింగర్‌గా పనిచేస్తుంది. కాగా రెహ్మాన్, సిద్ధ చౌహన్‌తో పాటు మరో ఐదు మంది అబ్బాయిలతో కలిసి ముద్ర పార్టీ నిర్వహించేందుకు మొయినాబాద్ మండలంలోని సురంగల్ సమీపంలోని నజీబ్ నగర్ రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి ఆర్ఎస్ ఫామ్ హౌస్ అద్దెకు తీసుకున్నాడు. రేహమాన్ సిద్ధ చౌహన్ భార్యతో పాటు ఆర్కెస్ట్రా మిగతా 2లో

## పోలీస్ సిబ్బంది ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిచేయాలి

### వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 09): పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి ఒత్తిడికి మిగతా 2లో

## వన మహోత్సవానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 09): పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, పచ్చదనం పెంపొందించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి సూచించారు. వనమహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులతో పాటు, ధరణి దరఖాస్తులు, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, ఉద్యోగుల సాధారణ



బదిలీలు తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సీఎస్ సమీక్ష నిర్వహించారు.మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ... వర్షాలు ఒకింత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం విస్తారంగా కురుస్తున్నందున పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ఇది ఎంతో అనుకూలమైన సమయమని సీఎస్ అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అనువైన స్థలాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని కార్యోన్ము ఖులను చేశారు. నాటిన ప్రతి మొక్కకు జియో మిగతా 2లో

ఒగ్లాపూర్ సమీపంలో కోళ్ల ఫారంలో

# బిహారీలతో గుట్కా తయారీ

- విశ్వసనీయ సమాచారంతో పోలీసుల రైడింగ్
- గత కొంతకాలంగా చేస్తున్న గుట్కా తయారీ గుట్టురట్టు
- వ్యక్తిపై కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన ఎస్సై ప్రవంతి



గుట్కా తయారీ వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఐ ప్రవంతి.

కోటపల్లి,మేజర్న్యూస్ (జూలై 09):గత కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా గుట్కా తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కోటపల్లి ఎస్సై ప్రవంతి తెలిపారు. ఇందుకు సంబంధించి కోటపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వివరిస్తూ... గత కొంతకాలంగా ఓగులాపూర్ సమిపంలోని 50 మంది బిహారీలతో హైదరాబాద్ కు చెందిన అబ్దుల్ కరీం అనే వ్యక్తి గుట్కా (గోవా ) ప్యాకెట్లను తయారు చేసి మహారాష్ట్రకు సరఫరా చేస్తుండడం గత కొంతకాలంగా కొనసాగుతుందన్న విశ్వసనీయ సమాచారాలతో కోటపల్లి ఎస్సై ప్రవంతి సిబ్బందితో కలిసి మంగళవారం ఓగులాపూర్ సమీపంలోని కోళ్ల ఫారం పై రైడింగ్ చేయగా దాదాపుగా 60 వేల విలువ గల గుట్కా తయారుచేసే రా మెటీరియల్ 40 కేజీలు 20 బ్యాగులు, గుట్కా తయారీకి సంబంధించి మిక్స్ పౌడర్ 6 కేజీలు 6 బ్యాగ్స్, గుట్కా 1000-50 ప్యాకెట్స్ 4 బ్యాగ్స్, 1000 ( ప్యాకింగ్ కవర్స్) 5 బెండల్స్‌లను స్వాధీనం చేసుకుని గుట్కా తయారుచేయి



స్వాధీనం చేసుకున్న గుట్కా బ్యాగులను చూయిస్తున్న పోలీసులు.

పాల్పడుతున్న అబ్దుల్ కరీం పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవంతి తెలిపారు.

# వైద్యం వికటించి బాలుడు మృతి

-వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ కొడుకు మృతి చెందాడని తల్లిదండ్రుల ఆరోపణ -నా కొడుకు మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి -బాలుడి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని ఆసుపత్రి చైర్మెన్ హామీ -తల్లిదండ్రుల రోదనలు -బాలుడి మృతిపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి -ఎస్ఎఫ్ఐ డిమాండ్





చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 9) :చేవెళ్ల పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ కొడుకు ప్రాణాలు పోయాయని బాలుడి తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. వైద్యం వికటించి అభంశుభం తెలియని బాలుడికి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని బాలుడి బంధువులు డిమాండ్ చేశారు. చేవెళ్ల మండలం చన్‌వెల్లి గ్రామానికి చెందిన కుర్వ శ్రీనివాస్, సంతోషలకు ఇద్దరు కుమారులు మనీశ్వర్(11) 6వ తరగతి, వర్షిత్ 4వ తరగతి చేవెళ్లలోని నవచైతన్య హై స్కూల్‌లో చదువుతున్నారు. ఇద్దరు కుమారులకు డెగ్యూ ఫీవర్ వచ్చిందని ఈనెల 5న చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేయించారు. అప్పటి నుంచి ఆసుపత్రిలోనే మనీశ్వర్, వర్షిత్ చికిత్స పొందుతున్నారు. సోమవారం రాత్రి మనీశ్వర్‌కు తీవ్ర జ్వరం రావడంతో డబుల్ డోస్ ఇంజెక్షన్ ఇచ్చారని తల్లిదండ్రులు ఆరోపించారు. అప్పటి నుంచి తమ కుమారుడు ఉలుకుపలుకు లేదని గుర్తించిన తల్లిదండ్రులు వైద్యులను నిలదీశారు. అప్పటికే మనీశ్వర్ మృతి చెందడంతో సీపీఆర్ నిర్వహించిన ఫలితం దక్కలేదు. తమ కొడుకు వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే చనిపోయాడని ఆసుపత్రి ఆవరణలో బైఠాయించి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను, గ్రామస్థులను సమూదాయించేందుకు ప్రయత్నించారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని పట్టుబట్టారు. జరిగిన విషయాన్ని ఫోన్ ద్వారా ఆసుపత్రి చైర్మెన్ పట్నం మహేందర్‌రెడ్డికి తెల్పడంతో బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

తల్లిదండ్రుల రోదనలు

తమ కుమారులు ఇద్దరికి డెంగ్యూ జ్వరం నుంచి కోలుకుని మంగళవారం డిచార్జీ అవుతారని సంతోషించిన తల్లిదండ్రులకు కన్నీరే మిగిలింది. పెద్ద కుమారుడు మనీశ్వర్ వైద్యం వికటించి మృతి చెందిన విషయాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేక బోరున విలపించారు. తమ కుమారుని చావుకు పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వైద్యులే కారణమని



శాపనార్థలు పెట్టారు.మరో కుమారుడు వర్షిత్ డెంగ్యూ జ్వరం నుంచి కొలుకుని మంగళవారం డిచార్జీ అయ్యాడు. కుమారుడు కళ్ల ముందే చనిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

బాలుడి మృతిపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో మృతి చెందిన 6వ తరగతి విద్యార్థి మనీశ్వర్ మృతి పట్ల ఎస్ఎఫ్ఐ విద్యార్థి కుటుంబానికి దిగ్భాంతిని ప్రకటించింది. డెంగ్యూతో బాధపడుతున్న మనీశ్వర్ నాలుగు రోజుల క్రితం ఆసుపత్రిలో చేరాడు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందడంతో బాలుడు మృతి పట్ల సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేయాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడుకోలు

- ప్రధానోపాధ్యాయులు చంద్రప్ప

కోటపల్లి, మేజర్న్యూస్( జూలై 09):గత కొంతకాలంగా కోటపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహించిన ఏడు మంది ఉపాధ్యాయులు వెళ్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రప్ప తెలిపారు. కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి వారిని శాలువాలతో సన్మానించి వేడుకలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానించిన ప్రధానోపాధ్యాయులు చంద్రప్ప.

## తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి.. ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ధారూర్,మేజర్ న్యూస్ (జూలై 9):ధరణి పెండింగ్ సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ధారూర్ మండల తహసీల్దార్ కార్యాలయానికి స్వయంగా వచ్చి పరిష్కరించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మంగళవారం తాహసిల్దార్ కార్యాలయానికి ఆకస్మికంగా వచ్చి పెండింగ్‌లో ఉన్న ధరణి మోటెషన్స్, టీఎం 33,పెండింగ్ సస్పెన్షన్ ఫైళ్లను పరిశీలించి 2022 వరకు గల ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించారు. 2023లోని పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసి ల్దార్ సాజిదా బేగం, డిటి విజయకుమార్ ఉన్నారు.



ధారూర్ తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యలను పరిష్కరిస్తున్న కలెక్టర్.

## రసాబాసాగా పీర్జాదిగూడ సర్వసభ్య సమావేశం

- వాడి వేడి గా సర్వసభ్య సమావేశం
- హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- మధ్యలోనే వాయిదా వేసిన మేయర్ జక్కా
- కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ కార్పోరేటర్ల మాటల యుద్ధం
- కొన్ని తీర్మానాలు ఆమోదమైనవి :మేయర్ జక్క వెంకట్ రెడ్డి వెల్లడి



రసాబసాగా సాగుతున్న సమావేశం

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 09): మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. మంగళవారం నగర మేయర్ జక్క వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని సెట్విన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సమావేశం మొదలవగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఓటింగ్ ప్రకారం నిధులు కేటాయించాలని కోరారు. దీంతో బీఆర్ఎస్ కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ఎలా జరిగిందో అలాగే నిర్వహించి పీర్జాదిగూడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ కార్పోరేటర్లు ససేమీరా అనడంతో సమావేశం కొద్దిసేపు వాయిదా వేశారు. దీంతో ఎంపీ వెళ్ళిపోగా తిరిగి మళ్ళీ సమావేశాన్ని ప్రారంభించారు. కానీ కార్పొరేటర్లు వినకపోవడంతో కొన్ని తీర్మానాలు చేసి వాయిదా వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు,కార్పొరేటర్లు పాల్గొన్నారు.



సెట్విన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపి ఈటెల, ఎమ్మెల్యే మల్లారెడ్డి

# విఘ్నేశ్వర కాలనీలో స్మశానవాటిక పనులు నిలిపివేయాలి : కాలనీవాసులు





గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 09) : నివాసాల మధ్యలో స్మశానవాటిక ఏర్పాటును నిలిపివేయాలని విఘ్నేశ్వర కాలనీవాసులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో అనేక ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటిని వదిలేసి తమ కాలనీలో స్మశానవాటికను ఎలా ఏర్పాటు చేస్తారన్నారు. తమ కాలనీలో క్రిస్టియన్ స్మశానవాటిక పనులను నిలిపివేయాలన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రశాంతంగా జీవించాలనే ఉద్దేశ్యంతో నివాసాలను కొనుగోలు చేశామన్నారు. తమ కాలనీకి ఆనుకొని ప్రభుత్వ స్థలం ఉండటం వల్ల అక్కడ క్రిస్టియన్ స్మశానవాటికకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని వివరించారు. ఈ స్మశానవాటిక పనులను ప్రారంభించడానికి కార్పోరేషన్ అధికారులు సన్నద్ధమవుతున్నారని వివరించారు. స్థానిక కాలనీలో కాకుండా మరో ప్రాంతంలో స్మశానవాటికను ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా సదరు స్థలాన్ని ప్రజల వినియోగార్థం పార్కుకు కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో కాలనీవాసులందరం కలిసి ఎమ్మెల్యే నివాసం ముందు ధర్నా చేస్తామని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే విఘ్నేశ్వర కాలనీని సందర్శించి సమస్యను తెలుసుకొని స్మవానవాటికను వేరే చోటకు మార్చే ప్రయత్నం చేస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల బీమాను అమలు చేయాలి : పోతర్ల సుదర్శన్ యాదవ్

## ★రైతులను మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 9): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వస్తే సమాగ్ర పంటల బీమా అమలు చేస్తామని చెప్పి ,అధికారంలోకి వచ్చిన తరువాత బీమాను కార్యచరణ చేయకపోవడం దురదృష్టకరమని జిల్లా కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజేందర్‌కు పంటల బీమాను అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ యాదవ్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమీటిల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 7 నెలలు అవుతున్న 2లక్షల రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ,కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి రైతులను మోసం చేశారని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో రైతులతో సంఘటితంమై పోరాటం చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి అయిల్ల యాదయ్యగౌడ్, దేశ్యానాయక్, తిరుపతి రెడ్డి, భూపాల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, పంతు నాయక్, రమేష్ నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనను విమర్శించే నైతిక హక్కు బిఆర్‌ఎస్‌కు లేదు

- పదేండ్ల పాలనలో బిఆర్‌ఎస్‌కు నిరుద్యోగులు, సర్పంచ్‌లు, స్థానిక సంస్థలెందుకు గుర్తుకురాలేదు
- ఆగస్టు 15 నాటికల్లా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలుపుకుంటుంది
- తెలంగాణలో కొన్ని ప్రాంతాలకే ప్రాధాన్యతనిచ్చి కేసీఆర్‌కుటుంబ పాలనకు తెరలేపింది నిజం కాదా
- కాంగ్రెస్ ప్రజాపాలనను జీర్ణించుకోలేక బిఆర్‌ఎస్ చేస్తున్న కుటిలయత్నాలను ప్రజలు విశ్వసించరు
- ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా తాజా మాజీ ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 09): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం రెండు దఫాలుగా అధికారం చేపట్టి పదేండ్లుగా నిరుద్యోగులను, గ్రామపంచాయతిల సర్పంచ్‌లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను పట్టించుకోని బిఆర్ ఎస్‌కు అధికారం కోల్పోయిన ఆరు నెలలకు నిరుద్యోగులు, సర్పంచ్‌లు, స్థానిక సంస్థల ఇబ్బందులు గుర్తుకు రావడం చూస్తున్నవారు నవ్వుకుంటున్నారని ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా తాజా మాజీ ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ విమర్శించారు. జగడమెట్లొస్తది జంగిలయ్య అంటే గిల్లి చూడు అదే ఒస్తది లింగమయ్య అన్నట్లుగా అధికారంలో ఉండి సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులివ్వకుండ వారి వేదనకు బిఆర్‌ఎస్ కారణమని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పేరిట చేపట్టిన పరీక్షలకు పేపర్ లీకేజీలతో గండికొట్టి నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడి, సంక్షేమ పథకాలు, సాగుప్రాజెక్టుల పేరిట కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టినోళ్ళు, ధరణి పోర్టల్ పేరిట భూరికార్డులు మాయం చేసినోళ్ళు తమ తప్పిదాలను పక్కనబెట్టి నేడు ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లిస్తున్న చందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామంలో మంగళవారం కొత్త పాండుగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత పాలకుల అనాలోచిత విధానాలతో బంగారు తెలంగాణ సైతం అప్పుల తెలంగాణగా



మారినప్పటికి, ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను పారదర్శకంగా అమలుచేస్తూ ఆరునెలల్లోనే ప్రజాధరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లానుకోవడం వారి అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థలకు రావాల్సిన 530 కోట్ల రూపాయల బకాయి నిధులను విడుదల చేయకుండ, ఎంపిటిసి, ఎంపిపిలు పలుమార్లు విన్నపాలు చేసినా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని పాండుగౌడ్ ధ్వజమెత్తారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పేరుతో యేండ్ల కాలంగా పేదప్రజలతో పాటు ఆసరా పెన్షన్ల పేరుతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులను మభ్యపెట్టింది వాస్తవం కాదా అని పాండుగౌడ్ ప్రశ్నించారు. అన్ని వర్గాల అభ్యున్నతి అంటూనే కుటుంబ పాలనతో ఏకపక్ష విధానాలు అవలంభించి తెలంగాణలోని కొన్ని పాంతాల అభివృద్ధికి నిధులు ఇచ్చి మిగతా ప్రాంతాలను పట్టించుకోకపోవడం వాస్తవం కాదా అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్‌సి, విద్యుత్, ఆర్టీసి ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి అనేక హామిలను తుంగలో తొక్కింది మీరు కాదా అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు లభిస్తున్న ప్రజాధరణను చూసి జీర్ణించుకోలేక అభూత కల్పనలతో ప్రజలను మభ్యపెట్టజూస్తున్న బిఆర్‌ఎస్‌కు చెందిన మాజీ మంత్రులు వాస్తవాలను గుర్తించాలని ఆయన కోరారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ కుటుంబపాలనతో విసుగెత్తిన ప్రజలు ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17స్థానాల్లో ఒక్కదాంట్లో కూడ వారికి అవకాశమివ్వకపోవడం పట్ల ఆత్మపరిశీలన చేసుకోవాలని పాండుగౌడ్ హితవుపలికారు. కాంగ్రెస్ ప్రజాపాలనకు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతుండడంతో బుగులు పుట్టి ఆ పార్టీ నేతలు కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నా వాటిని ప్రజలు విశ్వసించేస్థితిలో లేరని పాండుగౌడ్ పేర్కొన్నారు.

# పహాడి షరీఫ్‌లో అగ్ని ప్రమాదం

## విలువైన వస్తువులు సామాన్లు కాళీ బూడిద





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 09): ఫ్రిడ్జ్ కంప్రెషర్ పేలి ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. జల్ పల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ ఫ్రూట్ మార్కెట్ ఎదురుగా టైర్ షాప్ నిర్వహిస్తున్న ఓ కుటుంబం, పై అంతస్తులో నివాసం ఉంటున్నారు. మంగళవారం ఉదయం 7గంటలకు ఫ్రిడ్జ్ కంప్రెషర్ పేలి అకస్మాత్తుగా మంటలు అంటుకొని ప్రమాదం జరిగిందన్నారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకొని, అగ్నిమాపక శాఖ నుంచి ఫైర్ ఇంజన్ ను రప్పించి మంటలను ఆర్పించారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని, తమ కూతురు పెళ్లి కోసం తెచ్చిన విలువైన,వస్తువులు సామాన్లు ఖాళీ బూడిదయ్యాయని, సుమారు 5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# మా స్నేహితుడు ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు

## జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైన హరిశ్వర్‌రెడ్డిని సన్మానించిన స్నేహితులు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 09 ) : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆద్వర్యంలో జరిగిన ఇంటర్‌మీడియట్ జూనియర లెక్చరర్ గణిత విబాగంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ గ్రామానికి చెందిన గుమ్మల్ల హరీశ్వర్‌రెడ్డి 32వర్యాంకు సాధించాడు ఈ శుభసందర్భంగా తోటి మిత్రులు పదవ తరగతి 2005 బ్యాచ్‌కి చెందిన స్నేహితులు హరీశ్వర్‌రెడ్డిని శాలువ పూలమాల పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు. మాస్నేహితుడు ప్రభుత్వం ఉద్యోగం సాధించాడు అని గర్వంగా చెప్పుకుంటామని తోటి స్నేహితులు పేర్కోన్నారు. చిన్ననాటి నుండి హరిశ్వర్‌రెడ్డి ఎంతో కష్టపడి చదివే గుణం ఉందని అందుకే రాష్ట్ర స్థాయిలో 32వ ర్యాంకు నిలిచినట్లు వారు కొనియాడారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన చదువులు అధిరోహించి ఉన్నత స్థానాలలో నిలవాలని కోరుకుంటున్నాను అని స్నేహితులు పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో గాలి మల్లేష్, హరి, రాజేందర్‌గౌడ్, నరేందనర్, హమీద్, ఆంజనేయులు, రాజేష్‌రెడ్డి, బుగ్గరాములు, బోట్టు శ్రీను, ఎం మహేశ్వర్, కె శ్రీశైలం, సి వెంకటయ్య,కే రాజయ్య స్నేహితులందరు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 09): బడంగ్పేట్ కార్పొరేషన్లో శానిటేషన్ సిబ్బందికి మంగళవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్పొరేషన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర సరుకులను కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ రఘు, కార్పొరేటర్లు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన మొహర్రం ఉత్సవాలు

● పీర్ల ప్రతిష్ఠాపనతో ప్రత్యేక ప్రార్థనలు



పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎంఐఎం పార్టీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 9) : కులమతాలకతీతంగా సోదరభావంతో జరుపుకునే మొహర్రం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లో ప్రతిష్టించిన పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల కమిటీ నిర్వాహకులు ఖాతీబ్ ముజీబుర్ రహెమాన్, ఖాతీబ్ అబ్దుల్ లతీఫ్‌ల ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. కొడంగల్ పట్టణంలోని జామే మస్జిద్ పక్కన గల హల్ సాబ్ పీర్ల మసీద్, ఇమామ్ ఖాసీం, అలీ అబ్బాస్, ఖూని అలావ్, అలీ అస్ఘర్, బారా ఇమామ్, పోలీస్టేషన్ సమీపంలో గల హసేన్, హుసేన్ పీర్ల మసీదుల్లో పది రోజుల పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చివరి రోజు ఉత్సవాలకు కొడంగల్ నియోజకవర్గంతో పాటు సుదూర ప్రాంతాలైన భీమండి, మహారాష్ట్ర, షోలాపూర్, అహ్మదాబాద్, పూణే, బీదర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వస్తారని తెలిపారు. మొహర్రం ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 9 ): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు సంధ్య హుసేన్‌పూర్‌కు బదిలీ అయ్యారు. దీంతో మంగళవారం వారిని హుసేన్‌పూర్ పాఠశాల ఆవరణలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్‌పర్సన్ మైమూదా, మాజీ సర్పంచ్ అనంతమ్మ,కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల అంజిల్‌రెడ్డి తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అదే విధంగా హుసేన్‌పూర్ పాఠశాలలో పని చేసిన ప్రధానోపాధ్యాయుడు బాకారం మల్లయ్య బదిలీపై బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లడంతో ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు ఫర్హాన, పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించిన ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు

# కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● అన్నదాతలకు పెట్టుబడి సాయం చేయడంలో ప్రభుత్వం విఫలం ● ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకి రాంచౌహన్



తాసిల్దార్ మురళీధర్ కు మెమొరాండం ఇస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల మేజర్ న్యూస్ (జూలై09):అన్నదాత లను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకి రాంచౌహన్ అన్నారు మండల కేంద్రంలో తసిల్దార్ కార్యాలయంలోభారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన రోజులు గడుస్తున్నప్పటికిని రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫ్లయమైందని వారు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా మహిపాల్ ముదిరాజ్, రాష్ట్రకౌన్సిల్ మెంబర్ అంజిలయ్య, మండలపార్టీ అధ్యక్షులు సూర్యకాంత్ ,కిసాన్ మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు భీమయ్య, నాయకులు చంద్రలింగం, సురేందర్ గౌడ్, కిసాన్ మోర్చా మండలంఅధ్యక్షులు ప్రవీణ్, ఓ బి సి మండల అధ్యక్షులుమహేష్, మండల కోశాధికారి మహిపాల్, మండల కార్యదర్శి ఆంజనేయులు, అంజిలయ్య, సంతోష్ గౌడ్, రామచంద్రయ్య, కృష్ణయ్య,రాజు,బుగ్గయ్య,హనుమంతు, మల్లేష్, వెంకటేష్ గౌడ్, కృష్ణయ్య, వెంకటయ్య, ప్రభాకర్, మల్లేష్, చంద్రమౌళితదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఫసల్ యోజన అమలు చేయండి

● కీసర తహశీల్దార్ కార్యాయంలో వినతిపత్రం సమర్పించిన భాజాపా కిసాన్ మోర్చ నాయకులు



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కిసాన్ మోర్చా నాయకులు.

కీసర,మేజర్‌న్యూస్ః
రైతులకు బరోస కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫసల్ యోజన పథకంను అమలు చేయాలంటూ కీసర మండల కిసాన్ మోర్చా నాయకులు తహశాల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. భాజాపా కిసాన్ మోర్చ కీసర మండల అధ్యక్షుడు అబ్రబోయిన నాగరాజు ఆద్వర్యంలో తెలంగాణ రేవంత్ సర్కార్ రైతులకు రుణమాఫీ, రైతు బంధు ఇవ్వాలని రైతూ భీమా పథకం అమలు చేయాలని డామాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ సర్కార్ ఇచ్చిన మాటలకు కట్టుబడి రైతులకు అదుకోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం అమలుపర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్టు కృష్ణ యాదవ్, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ చినంగిని సుధాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నల్ల వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చెప్యాల రమేష్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు గోసుల శ్రీనివాస్, కృష్ణ యాదవ్, బోగారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్‌అన్న గెలుపుతో బాలాజీ మొకు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు



మొక్కతీర్చుకున్న నాయకులు

మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై09)గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రసాద్‌కుమార్ గెలుస్తే బాలాజీ మెక్కుతీర్చుకుంటామనీ మర్పల్లి కాంగ్రెస్ నాయకులు ఎం. రామేశ్వర్,పట్లూర్ ఎంపిటీసీ ఎం.సురేశ్,మాజీ సర్పంచ్ టి.సురేశ్, రాచన్నధరంసింగ్,సురేశ్,పాండురం గారెడ్డి,ఆగమయ్య అనంత్‌రెడ్డితదితరులు తిరుమల బాలాజీ మొక్కుతీర్చుకునామనీ తెలిపా రు.ప్రసాద్‌కుమార్‌గెలుపుతో పాటు,బారీ మెజార్టీ రావడం అనుకున్న దానికంటే అసెంబ్లీ స్పీకర్ పదవి రావడం మాకెంతో ఆనందంగా ఉందనీ రామేశ్వర్,ఎం.సురేశ్‌లు పేర్కొన్నారు. ఆయన గెలుపు వికారాబాద్ నియేజక వర్గం అభివృద్ధి నాంది అని వారు పేర్కొన్నారు.మర్పల్లి మండల అభివృద్ధికి మరింత కృషి చేస్తామనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంత్‌రెడ్డి ,రవిందర్‌రెడ్డి లు పాల్గొన్నారు.

## 5 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

● మోమిన్ పేట సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి



టేకులపల్లి లో సిసి రోడ్లు ప్రారంభించిన మోమిన్పేట్ సొసైటీ చైర్మన్ బి విష్ణువర్ధన్ రెడ్డి

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జులై 09)ః మోమిన్ పేట మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో గత ఎంపీ నిధులు తో ఐదు లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు మునీరుద్దీన్ ఇంటి నుండి గూడెపు బుచ్చయ్య ఇంటి వరకు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రైస్, వార్డు సభ్యుడు నీలి శ్రీనివాస్ గ్రామస్థులు ప్రభు గౌడ్, పరశురామ్ గౌడ్, పాండు, విటల్, మోహిజ్, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం



పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడు అల్లావుద్దీన్ ఆదిల్‌ను సన్మానించిన గ్రామస్థులు, పీఆర్‌టీయూ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 9): కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లి యంపీ యూపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఇంచార్జ్ హెచ్‌ఎంగా విధులు నిర్వహించిన అల్లావుద్దీన్ ఆదిల్ పదోన్నతిపై బషీరాబాద్ మండలం మంతట్టి యంపీపీఎస్ పాఠశాలకు బదిలీ అయ్యారు. దీంతో పాఠశాలలో బదిలీ అయిన అల్లావుద్దీన్ ఆదిల్‌ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎండీ.గౌస్‌పాష, చైర్ పర్సన్ నసీమున్నీసాబేగం, జామే మస్జిద్ అధ్యక్షుడు పాష, మస్జిద్ ఇమామ్ హాఫీజ్ ఇస్రాఫిల్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సులేమాన్, మాజీ మండల అధ్యక్షుడు అబ్దుల్‌హక్, జిల్లా అసోసియేట్ సభ్యుడు దినేశ్‌సింగ్ తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుడు అల్లావుద్దీన్ ఆదిల్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఖాజ, ఖలీల్, అబ్దుల్‌నబీ, అజంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఫోన్ పోయిందా... అయితే చింతించకండి

- ఆధునిక టెక్నాలజీ తో ఫోన్ ల రికవరీ
- 25 ఫోన్ లు రికవరీ చేసి బాధితులకు అప్పగించిన బాలాపూర్ పోలీసులు
- సిబ్బందికి అభినందనలు తెలిపిన ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 09):గతంలో సెల్ ఫోన్ పోతే దానిపై ఆశలు వదిలేసుకోవాల్సిందే. వెంటనే సిమ్ బ్లాక్ చేసి కొత్త ఫోన్ కొనుక్కునేవారు బాధితులు. అయితే ఇప్పుడు సెల్ ఫోన్ రికవరీ అనేది సులభంగా మారింది. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి పోయిన సెల్ ఫోన్ లను పెట్టే పట్టిస్తున్నారు మన పోలీసులు. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ స్థానంలో ఉన్నారనే చెప్పాలి. ఇదే క్రమంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలించబడిన,పోగొట్టుకున్న సెల్ ఫోన్ల బాధితులు బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా,పోలీసులు పోయిన ఫోన్ల యొక్క ఐఎంఈఐ సెంటర్లతో సిఈఐఆర్ అప్లికేషన్లు ఎంట్రీ చేసి దర్యాప్తు చేశారు.దానితో మొత్తం 25 విలువైన స్మార్ట్ ఫోన్ ల రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క సెల్ ఫోన్ ల విలువ సుమారు 5 లక్షల అరకు ఉంటాయని అంచనా వేసి నిర్ధారణ చేశారు.బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోన్ లు పోగొట్టుకున్న బాధితులకు మంగళవారం మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి భూపతి,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మధు, క్రైమ్ టీం కలిసి బాధితులకు అందించారు. పోగొట్టుకున్న ఫోన్ లు అసలు దొరుకుతాయని బాధితులు అనుకోలేదు,కానీ బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో తిరిగి ఫోన్లని అప్పగించడంతో చాలా సంతోషం వ్యక్తపరిచారు. ఫోన్లను రికవరీ చేయడంలో కృషిచేసిన బాలాపూర్ డిఐకి, క్రైమ్ సిబ్బందికి ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## యాచారం ప్రభుత్వ పాఠశాలలో క్రీడా సామాగ్రి పంపిణీ

**యాచారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ నారాయణ**



యాచారం మేజర్ న్యూస్ (జులై 09): ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని ఎస్సై వెంకట్ నారాయణ విద్యార్థులకు సూచించారు. మంగళవారం యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం వస్తుందని తెలిపారు. నిత్యం ఆటల్లో పాల్గొనడం ద్వారా దేహదారుఢ్యం పెంపొందుతుందని చెప్పారు. రోజువారి అలవాటులో భాగంగా క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు ఆటల్లో రాణించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిటిడిఓ కి వినతిపత్రం అందజేత



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జులై 09) : రంగారెడ్డి జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ హాస్టల్లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిటిడిఓ డిటిడిఓ రామేశ్వరి దేవి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో చదువుకునే గిరిజన విద్యార్థులకు హాస్టల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన మంచి త్రాగునీరు అందించాలని, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ మొత్తంలో విద్యార్థులు హైదరాబాద్ కు సమీపంలో గల జిల్లాలో చదువుకోవడానికి వస్తున్నారని వారికి నాణ్యమైన ఆహారం లేకపోతే చదువుకు దూరమయ్యా అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.కొంతమంది హాస్టల్ వార్డెన్లకు రెండు అంతకన్నా ఎక్కువ హాస్టల్లో ఇన్చార్జి భాధ్యత ఇవ్వడం వల్ల విద్యార్థులకు కల్పించాల్సిన వసతులపై శ్రద్ధ వహించడం లేదని వారు ఆగ్రహం తెలియజేశారు. కడ్తల్, మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవని, విద్యార్థులు రాత్రి సమయాలలో భయభ్రాంతులకు గురవుతున్నారని వారు తెలియజేశారు. అన్ని వసతులతో కూడిన పక్కా భవనాలను నిర్మించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సరైన ఆహారం అందించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గండికోట శివ, వివేక్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 09): పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను అభిమానులు నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ కొరివి బాలకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చారిత్రాత్మకమైన యూనివర్సిటీలో విద్యను అభ్యసించి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత పదవులు అధిరోహించిన సీతక్కకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం

**చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్**



శంకర్పల్లి మేజర్ న్యూస్( జూలై 9) శంకర్పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం రోజున మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ 4,5 వార్డులలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో సీసీ రోడ్డును, కౌన్సిలర్ లక్ష్మమ్మ రాంరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డును అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. ఇప్పటివరకు సుమారు అన్ని వార్డులలో 80 శాతం రోడ్లు, అండర్ డ్రైనేజీలు, వీధి దీపాలు పూర్తి చేసామని, మిగతా వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. రాబోయేది వర్షాకాలం కాబట్టి, ప్రజలు అంటువ్యాధులు రాకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ గోపాల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 9 ) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి కొందుర్గు శాఖవారి ఆధ్వర్యంలో ఎబివిపి 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం జెండా ఎగురవేశారు. అదే విదంగా భరతమాత, స్వామివివేకనందా చిత్రపటాలకు పూలమాల వేసి జేజేలు చెప్పారు. అనంతరం ఎబివిపి మండల అధ్యక్షులు వంశీ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులకు ఏ ఆపద వచ్చిన ఏబివిపి నాయకులు అండగా ఉంటారని అన్నారు. విద్యార్థులంతా ఐఖ్యతతో కార్యక్రమాలలో పాల్గోని దేశం కోసం పనిచేయాలని అన్నారు. 1949 జూలై 9 డిల్లీ యూనివర్సిటిలో పురుడుపోసుకుంది . జ్ఞానం, శీలం, ఏకతా అనే మూడు అంశాలపై నడుస్తుంది. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన మేమున్నామని ధైర్యాన్ని ఇస్తుంది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలో అతిపెద్ద విద్యార్థి సంస్థగా వ్యాపించిందని అనేక రకాల అంశాలతో ఏబివిపి విద్యార్థి ప్రతి ఒక్కరికి ఉపయోగపడేది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, రాకేశ్, జగదీశ్, శ్రీశైలం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

## విద్యార్థుల సమస్యలపై పోరాడేది ఏబీవీపీ

**-ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులు శిరీష**



చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 9) ఃవిద్యార్థుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేసేది ఏబీవీపీ అని ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులు శిరీష అన్నారు. ఏబీవీపీ ఆవిర్భావం సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం ఏబీవీపీ కార్యకర్తలు జెండా ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....5 మందితో ఏబీవీపీ మొదలైందని, జాతీయవాధ బావాలతో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఏబీవీపీ దేశంలోనే అతిపెద్ద ఎక్కువ సభ్యత్వంతో పని చేస్తుందని, ఉద్యమాలతోపాటు మరెన్నో సేవ కార్యక్రమంలో ముందుంటుందన్నారు. అడుగడుగున విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేస్తూ దేశం కోసం పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులను జాతీయవాదులుగా తయారు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్, సభ్యులు రాఘవేందర్, ప్రదీప్, కిషోర్, ప్రేమ్, హరికృష్ణ, శివ, అనిల్, విష్ణు ఉన్నారు.

## గ్రామస్థుల ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్న్యూస్ (జూలై 09): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన కొప్పుల రాములుగౌడ్ ఇటీవలే గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఇంటిపెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి గ్రామస్థులంతా పార్టీలు, సంఘాలకతీతంగా ముందుకు వచ్చి అండగా నిలిచారు. ఈ మేరకు గ్రామస్థుల సహకారంతో స్వచ్ఛందంగా సమకూర్చిన 52వేల 300 రూపాయలను మంగళవారం రాములుగౌడ్ కుటుంబీకులకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసినవారిలో ఇర్విన్ తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, మాజీ ఎంపిపి పబ్బు లక్ష్మమ్మయాదయ్యగౌడ్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ గుండె వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు పి.శ్రీనివాస్గౌడ్, వివధ పార్టీల నాయకులు, గ్రామస్థులు ఎరుకల శివకుమార్గౌడ్, గుండె శ్రీశైలంగౌడ్, కొమ్మగోని శ్రీనివాస్గౌడ్, శ్రీశైలం, పాలకుర్ల రమేష్గౌడ్, కొప్పుల జంగయ్యగౌడ్, కండె అంజన్, బావండ్లపల్లి కోటేష్, ఎరుకల బిక్షపతిగౌడ్, పెంటమల్ల నర్సింహ్మ, హరీష్రెడ్డి, కంచుకట్ల రాము, పాలకూర్ల జగన్, మహేంద్ర చారి, కొప్పుల శివ తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణపల్లి లో ఘనంగా బదిలీ వీడ్కోలు



దోమ,మేజర్‌న్యూస్ (జులై 09)ః దోమ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల బ్రాహ్మణపల్లి గ్రామంలో బదిలీ వీడ్కోలు, స్వాగత సన్మాన కార్యక్రమం గ్రామస్తులు నిర్వహించడం జరిగింది. బదిలీ వీడ్కోలు సంతోష మేడం గత 6 సంవత్సరాల నుండి బ్రాహ్మణపల్లి గ్రామంలో బోధించారు. ఇక్కడ పిల్లలు గాని గ్రామస్తులు గాని ఆమె వెళుతున్న చాలా బాధపడ్డారు ఆమెకి సన్మానించడం జరిగింది. అదేవిధంగా నూతనంగా ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి మరియు రఘువీర్ కి వెల్కమ్ చెప్తూ వారికి కూడా సన్మానించడం జరిగింది. స్కూల్ మాజీ చైర్మన్ రవి వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పి.రఘురాం మాట్లాడుతూ.. సంతోష మేడం చాలా కాలంగా మా గ్రామం లో ఉండి పిల్లలకు గానీ గ్రామస్తులతో అందరితో చాలా చక్కగా ఉంటూ పిల్లల పేరెంట్స్ తో నచ్చజెప్పి పిల్లల్ని స్కూల్ కి తెప్పించే ప్రయత్నం చాలా చేశారు అదేవిధంగా ఇప్పుడు నూతనంగా వచ్చినటువంటి ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి సార్ గారు , రఘువీర్ కూడా అదేవిధంగా పిల్లలని చక్కగా చదువుతోపాటు క్రమశిక్షణ, ఆటపాటలతో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద తండా హెచ్ఎం గోపాల్, రేణుక , అంగన్వాడి టీచర్ లక్ష్మి, ఆయా మహేశ్వరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు 50 సంవత్సరాలు పూర్తి

● వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్ ● దోమ దత్త సాయి హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి



విష్ణువర్ధన్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (జులై 09)ః హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్ ఇస్తున్నట్లు దోమ శ్రీ దత్త సాయి హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఆవిర్భవించి జూలై 2024 రోజుకు 50 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మండల పరిధిలో గత పది సంవత్సరాల నుండి మమ్మల్ని ఆదరిస్తున్న వినియోగదారులు వారి వారి గ్యాస్ పొయ్యిలు ఏమైనా రిపేర్ ఉంటే ఏజెన్సీ వారిని సంప్రదించాలని, అలాంటి పొయ్యిలు అన్నిటిని ఏజెన్సీ వారే ఉచితంగా రిపేరు చేయించి ఇస్తారని తెలిపారు.అదేవిధంగా మీరు వినియోగించే రబ్బర్ ట్యూబ్ పైన కాల పరిమితి ముద్రించి ఉంటుంది అని, ఐదు సంవత్సరాలు దాటిన రబ్బర్ ట్యూబులు కచ్చితంగా మీరు మార్చుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

● బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి



తాహసిల్దార్ కు వినతిపత్రం అందిస్తున్న బిజెపి శ్రేణులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 09)ః ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలంటూ కుల్కచర్ల మండల బిజెపి అధ్యక్షుడు సూర్యకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టి తహసిల్దార్ మురళీధర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... చేతకాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయిని భీమయ్య, సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం,సురేందర్ గౌడ్, కిసాన్ మోర్చా మండలం అధ్యక్షులు వార్ల ప్రవీణ్, ఓబిసి మండల అధ్యక్షులు మహేష్, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, చెల్లాపూర్ మండల కార్యదర్శి కొండ ఆంజనేయులు, వార్వల్ల అంజిలయ్య, సంతోష్ గౌడ్, భిజ్జారం రామచంద్రయ్య, తిర్మలాపూర్ కృష్ణయ్య, రాజు, వెన్నచెడు బుగ్గయ్య, అంతారం హనుమంతు, సంగ్రమోని మల్లేష్, వెంకటేష్ గౌడ్, జక్లపల్లి కృష్ణయ్య, కొత్తపల్లి వెంకటయ్య, ప్రభాకర్, గాదె మల్లేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నర్సింహులు

● ఘనంగా బోనాల ఉత్సవాలు



తాండూరు మేజర్ న్యూస్ (జూలై 09)ః తాండూరు పట్టణంలోని సాయి పూర్ మంగళవారం నాడు బోనాల పండుగ ఉస్తవలు ఘనంగా జరిగాయి సాయి పూర్ లోని 9వ వార్డులో గల తాత గుడి దగ్గర బోనాల ఉత్సవాలు నిర్వహిస్తారు. తాండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నర్సింహులు కుటుంబ సభ్యులతో కలిసి బోనం ఎత్తుకున్నారు. సాయి పూర్ లోని మహిళలతో కలసి నైవేద్యాలతో కూడిన బోనం ను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దీప నర్సింహులు మాట్లాడుతూ పెద్ద ఎత్తున మహిళలతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరి పైన ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఏయూలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం

ఘట్కేసర్, మేజర్ న్యూస్(జులై, 09):మండలంలోని అనురాగ్ యూనివర్సిటీలో యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఒన్ వీక్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఆన్ అడ్వాన్స్ ట్రెండ్స్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ అనురాగ్ యూనివర్సిటీ యొక్క సివిల్ ఇంజనీరింగ్ విభాగం పర్యావరణ స్థిరత్వం పై ఒక వారం పాటు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను సోమవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ఆర్టీవో డాక్టర్ ఎన్. వాణి ప్రారంభించారు. డాక్టర్ వాణి "సివిల్ ఇంజనీరింగ్‌లో పర్యావరణ స్థిరత్వం" గురించి విలువైన ఉపన్యాసాన్ని అందించారు, ఇందులో స్థిరమైన డిజైన్, హరిత భవన సామగ్రి, శక్తి సామర్థ్యం, నీటి సంరక్షణ మరియు వ్యర్థాల నిర్వహణ పై దృష్టి సారించారు. ఈ ప్రోగ్రామ్ ఫ్యాకల్టీ సభ్యులను స్థిరమైన పద్ధతులపై తాజా జ్ఞానం మరియు నైపుణ్యాలతో సమర్థంగా తయారు చేయడానికి, పర్యావరణ బాధ్యత మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి లక్ష్యం. ఇంజనీరింగ్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ వి. విజయకుమార్, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ బి. నరేందర్, ఎఫ్ డి బి కన్వీనర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ డాక్టర్ జి. వెంకట రావు, మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కె. ఎస్. చలపతి మరియు వివిధ సంస్థల ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.



# ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హెల్త్ క్యాంప్



హెల్త్ క్యాంప్ పరిశీలిస్తున్న రాఘవేందర్ గౌడ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 09)ః కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో పూర్వ ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో మహావీర్ హాస్పిటల్ చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అఖిలభారత విద్యార్థి పరిషత్ గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు ఎదురులేని సంస్థ జాతీయ వాదం దేశభక్తి కలిగిన సంస్థ విద్యార్థి పరిషత్ అని అన్నారు. గ్రామంలో కూడా హెల్త్ క్యాంపు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, స్థానిక నాయకులు శేఖర్ గౌడ్, రాజశేఖర్, శ్రీనివాస్, వెంకటయ్య, మేకల హనుమంతు, ఆంజనేయులు, నర్సింలు, చీపిరు శ్రీనివాస్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న భీంరెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 09)ః కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన 50 మంది వివిధ పార్టీల నాయకులు మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంతో పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిల్లయ్య గౌడ్, మండల్ కోఆప్షన్ సభ్యులు జలీల్, అంతారం మాజీ సర్పంచ్ కృష్ణ, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగయ్య, తదితరులు ఉన్నారు

# అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

● సీఎస్ శాంతి కుమారి ● జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా అన్ని చోట్ల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలి ● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


వీసీ ద్వారా మాట్లాడుతున్న సిఎస్ శాంతికుమారి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 09): అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, ఉద్యోగుల బదిలీలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గత జూన్ మాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారని, రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని, గ్రామాలకు అవసరమైన మొక్కలను, అందులో పెద్ద మొక్కలను నాటాలని, ప్రతి మొక్కను జియో టాగ్ చేయాలని సూచించారు. ఆడబిడ్డలను ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని, , ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని, జిల్లా, మండల మహిళా సమాఖ్యలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని యాక్షన్ ప్లాన్ తో వర్క్ షాప్ లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి. సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పారిశుధ్యం ముఖ్యమని, కిచెన్, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ,


కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్,జిల్లా అధికారులు.

మలేరియా, అతిసారా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశా, ఎ.ఎన్. ఎం. సిబ్బంది క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగం సంబంధించి ఎరువులకు ఎలాంటి కృత్రిమ కొరత లేకుండా చూడాలని, రైతు భరోసా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు నేస్తం ప్రోగ్రాముల ద్వారా రైతులకు కావలసిన సలహాలు, నూతన సాగు విధానాలపై ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులలో పూర్తి కాని పనులను వెంటనే చేయాలని తెలిపారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే ఉద్యోగుల బదిలీలు నిబంధనలను పాటిస్తూ ఈనెల 20 లోగా ముగించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.....జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా అన్ని చోట్ల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులను పూర్తి చేయాలనీ, సీజినల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ,జిల్లా లో వనమహోత్సవం క్రింద మొక్కలు నాటేందుకు స్తాలాలను ఎంపిక చేయాలనీ, బదిలీల ప్రక్రియలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముందుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , డి ఆర్ డి ఎ శ్రీనివాసులు, ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, డి ఇ ఓ రేణుకా దేవి, వ్యవసాయ అధికారి గోపాల్, డి పి ఓ జయసుధ, పంచాయత్ రాజ్ ఇ.ఇ. ఉమేష్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## హోటల్స్‌లో మున్సిపల్ కమిషనర్ తనిఖీలు

### నాణ్యత, పరిశుభ్రత పాటించని యజమానులకు జరిమానా



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జూలై 09):జల్ పల్లి మున్సిపల్ పరిధిలో పలు హోటల్స్‌లలో మంగళవారం జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి తనిఖీలు నిర్వహించారు. నాణ్యత, పరిశుభ్రతను పాటించని హోటల్స్ యజమానులకు జరిమానా విధించారు.జల్ పల్లి మున్సిపల్ పరిధిలోగల ఎర్రగుంటలోని లిబ్రా హోటల్, నేచర్ కేర్ టిఫిన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీ చేశారు మున్సిపల్ కమిషనర్. హోటల్లలో కుళ్ళిపోయి నటువంటి చికెన్ తదితర తినుబండారాలను చూసి అవాక్కయ్యారు.నాణ్యత పరిశుభ్రత పాటించని లిబ్రా హోటల్ యజమానికి 10వేల రూపాయలు, నేచర్ కేర్ టిఫిన్ సెంటర్ యజమానికి 2వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. హోటల్ యజమానులు కిచెన్,తదితర సెక్షన్లలో పరిశుభ్రత, నాణ్యత పాటించాలని తెలిపారు. లేనియెడల జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## తాండూరు ఆర్టీసి డీఎం సమత బదిలీ కొత్త డిఎంగా సురేష్‌కు పోస్టింగ్

● ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్



తాండూరు మేజర్ న్యూస్ (జూలై 09): వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్టీసి డిపో మేనేజర్ గా పనిచేస్తున్న సమత రెడ్డి బదిలీ అయ్యారు రాష్ట వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో బాగంగా సమతను కుడా బదిలీ చేస్తూ మంగళవారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఉప్పల్ డిపోలో పనిచేస్తున్న సురేష్ కుమార్ ఇక్కడకు డిపో మేనేజర్ గా ప్రమోషన్ పైన వస్తున్నారు సమత రెడ్డి ఇక్కడ రెండున్నర ఏళ్ల పాటు పనిచేశారు సమత రెడ్డి పై ఎన్నో ఆరోపణలు విమర్శలు వచ్చాయి.

## ఉపాధ్యాయులకు జాతీయ పురస్కారాలు

● ఈ నెల15 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ● డీఈఓ విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 09): జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు విద్యా శాఖ 2024 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందించనుంది. ఇందుకు గాను ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతోంది. అభ్యర్థులు ఈ నెల 15లోగా http:/nationalawardsto teach- ers.education.gov.inలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖఅధికారిణి ఐ. విజయ కుమారి తెలిపారు.

## మాజీ ఐఏఎస్ అధికారి ఇంట్లో బీభత్సం సృష్టించిన దొంగలు

– 12 తులాల బంగారు ఆభరణాలు చోరీ



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 09) : మాజీ ఐఏఎస్ అధికారి ఇంట్లో దుండగులు దూరి ఇళ్లు గుల్ల చేసిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ కిష్టారెడ్డి నగర్ కాలనీలో మాజీ ఐఏఎస్ అధికారి రవిబాబు కుటుంబ సభ్యులతో కలిసి నాలుగు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి విజయవాడకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దొంగలు పక్కా ప్రణాళికతో ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న 12 తులాల బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లారని సమాచారం. కాగా సోమవారం రాత్రి 12 గంటల సమయంలో మాజీ ఐఏఎస్ అధికారి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి చేరుకోగా ఇంట్లో బీభత్సమైన వాతావరణం కనిపించింది. దీంతో విషయాన్ని నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేర్జు కేసు నమోదు చేసుకున్న పోలీ సులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో పరిసర ప్రాంతాల్లో దొంగలు రెచ్చిపోతున్నారన్నారు. ఇదే ప్రాం తంలోని ఆంజనేయస్వామి దేవాలయం హుండీ ఎత్తుకెళ్లగా, మరో కాలనీలో ఇంట్లోకి చొరబడి బంగారం నగదు కూడా ఎత్తుకెళ్లారు. ఇలా వరుస దొంగతనా లు జరుగుతుండటం స్థానికంగా తీవ్ర ఆందోళనను కలిగిస్తుంది. ఈ ప్రాంతంలో పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసి నేరాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నెర్రెలు బారుతున్న చెరువు కట్టలు

●వర్షకాలంలో పొంచి ఉన్న ప్రమాదం ● చెరువు కట్టలపై ముళ్లచెట్లతో ఇబ్బందులు ● కన్నెత్తి చూడని సంబంధిత శాఖ అధికారులు ● నెలలుగా గ్రామ పంచాయతీలకు రాని ప్రత్యేక అధికారులు



మేడ్చల్ మేజర్ న్యూస్ (జులై 9) : వర్షకాలంలో భారీ ఎత్తున వర్షాలు పడుతున్నా మండలంలోని చెరువు కట్టలను పరిశీలించి మరమ్మత్తులు చేయించాల్సిన ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టల వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు ఆయా గ్రామాల ప్రజల వైపు నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మేడ్చల్ మండలంలోని సుమారు అన్ని గ్రామాల చెరువు కట్టలు నెర్రెలు బారి గుంతలు, కాలువలుగా ఏర్పడి ప్రమాదకరంగా మారితే మరోవైపు కొన్నిచోట్ల చెరువు కట్టలు సగం వరకు కొట్టుకుపోయాయి. వర్ష కాలంలో చెరువులోకి నీరు వచ్చి చేరి నెర్రెలు బారిన కట్టలు తెగిపోయి ఆయా గ్రామాల చెరువు కట్టల కింద ఉన్న పంట పొలాలకు ప్రమాదం పొంచి ఉంది. ఈ విషయంపై పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు ఈ చెరువుల వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు భారీగా వినిపిస్తున్నాయి. చెరువు కట్టలపైన ముళ్ల చెట్లు పెరగడం వల్ల మనుషులు నడవడానికి కూడ నెలకొన్నది. వర్ష కాలంలో చెరువులోకి నీరు వచ్చి చేరినప్పుడు చెరువు కట్టపై నుంచి ఎలా వెళ్లి కట్ట నాణ్యతను పరిశీలిస్తారని పలువు రు ఆ యా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఎక్కడ ఉన్నారు ? విధులు ఎక్కడ నిర్వహిస్తున్నారో ఆ దేవుడికే తెలియాలని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖకు కేటాయించిన అధికారులు వర్షాకాలానికి ముందే వేసవి కాలంలో చెరువు కట్టపై పేరుకుపోయిన ముళ్ల చెట్లను రోజుకు కొన్ని తొలగింపచేస్తే ఇప్పటి వరకు చెరువు కట్టపై నడిచి వెళ్ళడానికి ఇబ్బంది ఉండేది కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామాల వైపు కన్నెత్తి చూడని ప్రత్యేక అధికారులు :** సర్పంచుల పదవి కాలం ముగియడంతో ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేనందున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను వీలంలేని పరిస్థితి నియమించింది. కానీ చెరువు కట్టల పరిస్థి తులపై మండల ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని లేదా అప్రమత్తమవ్వాలని చెప్పాల్సిన ప్రత్యేక అధికారులు సైతం వారికి కేటాయించిన గ్రామ పంచాయతీల వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వివిధ దస్త్రాలపైన సైతం ప్రత్యేక అధికారి సంతకాలు అవసరమైతే గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామానికి కేటాయించిన ప్రత్యేక అధికారి కార్యాలయానికి వెళ్లి సంతకాలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైన సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి చెరువు కట్టలను పరిశీలించి వాటిని సరిచేసి, చెరువు కట్టలపైన పేరుకు పోయిన ముళ్ల చెట్లను తొలగించాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## కమిషనర్ తమ మనోభావాలను దెబ్బతీశారు

● కార్పొరేషన్ కార్యాలయం ఎదుట

నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ కార్పొరేటర్లు



పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగిన కాంగ్రెస్ కార్పొరేటర్లు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 09): పీర్జాదిగూడ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరుగనున్న నేపథ్యంలో తమ మనోభావాలను కించపరిచే విధంగా కమిషనర్ తిలేశ్వరావు వ్యవహరించారని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ కార్పొరేటర్లతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం 11 గంటలకు నిర్వహిస్తున్నామని చెప్పి సమయపాలన పాటించకకుండా సమావేశం ప్రారంభించకుండా అలసత్వం వహించడంతో, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కమిషనర్ వ్యవహార శైలి తమ మనోభావాలను దెబ్బతీషాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన తమను గంటల తరబడి పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ప్రజా ప్రతినిధులను పట్టించుకోని కమిషనర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అమర్ సింగ్, బొడిగే స్వాతి కృష్ణ గౌడ్,శాలిని శ్రీకాంత్ గౌడ్,పిట్టల మల్లేష్,బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి, పాశం శశిరేఖ బుచ్చి యాదవ్, సుభాష్ నాయక్,మాదుగుల చంద్రారెడ్డి, తుంకుంట్ల లక్ష్మి ప్రసన్న శ్రీధర్ రెడ్డి, యాసారం మహేశ్వరి మహేష్, కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, బొడిగే రాందాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్థుల ధ్వంసమే లక్ష్యమా

● విలేకరుల సమావేశంలో ప్రశ్నించిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు

● కండువాలు మారితే కక్ష్య పెరుగుతుందా..?

● పీర్జాదిగూడ నగర అధ్యక్షుడు బండారి రవీందర్





మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 09): పీర్జాదిగూడ కార్పొరేషన్ లో కాంగ్రెస్ హయాంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదని.. దౌర్జన్య పాలనని ఫీర్జాదిగూడ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు రవిందర్ ఘాటుగా విమర్శించారు. మంగళవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు బండారి రవీందర్ అధ్యక్షతన కార్పొరేటర్ల తో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యమనేది ప్రజలకు భాసగా ఉండాలి కానీ.. రాజ్యమేలే వారే హింస పెట్టే దౌర్భాగ్యం దాపురించిందని మండిపడ్డారు. అమాయక ప్రజల ఇండ్లను కూల్చడం,వారి హక్కులు కాలరాస్తున్న అత్యంత విషాదకరమైన చీకటి రోజని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుర్మార్గ పాలన పరాకాష్టకు చేరుకుందన్నారు. పీర్జాదిగూడ పాలకవర్గం ఏర్పడి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు గడుస్తుందని ఏనాడు సీలింగ్ భూమి అనని కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లగానే అన్ని మారుతాయా అని ప్రశ్నించారు. ఆ స్థల భూస్వామి, ప్లాట్లు చేసి అమ్మింది ఇద్దరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని అమ్మిన వారే నేడు అది సీలింగ్ ల్యాండ్ అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే అనిపిస్తుందని అన్నారు.నిబంధనల ప్రకారం అన్ని అనుమతులుండటంతో కార్పొరేటర్లు కొందరు మధ్యవర్తులుగా ఉండి విక్రయించడంతో వారిని అందులో ఇరికించి దారికి తెచ్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూల్చివేతల పర్వం చేపట్టారన్నారు. మేయర్ పై అవిశ్వాసంలో నెగ్గాలనే ప్రయత్నంలో భాగంగా బీఆర్ఎస్ కు చెందిన పలువురు కార్పొరేటర్లపై ఈ తరహా ఒత్తిడి పెంచితే తమ దారికొస్తారనే వ్యూహరచన చేశారంటూ వ్యాఖ్యానించారు.అనంతరం కార్పొరేటర్లు మాట్లాడుతూ పీర్జాదిగూడ మేయర్ పీఠం కొరకరాని కొయ్యగా మారడంతోనే అధికార పార్టీ నాయకులు సామ, దాన, భేద, దండోపాయాలలో భాగంగా ఈ చర్యకు ఉపక్రమించారన్నారు.ఈ తరహా బెదిరింపులకు పాల్పడితే భయపడి మారుతారని కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకుల తీరు అదోలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పేదల ఇండ్లు కూల్చడము న్యాయమా..? పేదలను పీడించడం, ఏడిపించడమే మీ ప్రజా పాలననా ! అని ప్రశ్నించారు. ప్రజలు అధికారం కబెట్టింది ఇందుకేనా అని ప్రశించారు.ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య,దొంతిరి హరిశంకర్ రెడ్డి,మదుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత రెడ్డి,బచ్చ రాజు,కొల్తూరి మహేష్,బీఆర్ఎస్ పార్టీ నగర ప్రదాన కార్యదర్శి రఘువర్దన్ రెడ్డి,నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,మనోరంజన్ రెడ్డి,మహిళ అధ్యక్షురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 09) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్‌పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఓడిబియ్యము సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇబ్రహీంపట్నంకు చెందిన పెర్క రుద్రాంశ్ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు పెర్క శ్రీనివాస్-సంతోష దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



## పొలంలో దారి కోసం ఇరువురి మధ్య ఘర్షణ

● మనస్తాపంతో పురుగుల మందు త్రాగబోయిన రైతు

● రైతును అడ్డుకున్న పోలీసులు





ధారూర్,మేజర్ న్యూస్ (జూలై 09): పొలంలో తొవ్వ కోసం ఇరువురి మధ్య ఘర్షణ నెలకొంది.మండల పరిధిలోని కేరల్లి గ్రామంలో భూ విభాగంతో రైతుకు అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టే ప్రయత్నం చేయగా వారు ఇంకా ఆ గొడవ పెద్దది కాకుండా ఉండడం కోసం అదనపు బలగాన్ని తీసుకువచ్చారు. వివరాలలోకి వెళితే కేరెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల 139 గల సర్వే నంబర్ లో పిట్టెల శ్రీనివాస్, పిట్టెల గోపాల్, పిట్టెల రాజు, పొలం ఉంది.వీరి పొలంలో గ్రామకంతం భూమి ఉందని రెవెన్యూ అధికారులు సర్వే చేసి రిపోర్ట్ అందజేశారు.దీంతో మంగళవారం ఎంపీవో షఫీ ఉల్లా ఖాన్, పంచాయతీ కార్యదర్శి పోలీసు బలగంతో గ్రామ కంతం భూమి రెవెన్యూ వారు తేల్చడంతో పై అధికారుల ఆదేశాలతో ఆ రైతు పశువులను కొట్టేయడం కోసం నిర్మించుకున్న షెడ్డు కొంత భాగాన్ని గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించి తొవ్వ బౌండరీస్ వేసే క్రమంలో అధికారులకు రైతులకు మధ్య తీవ్ర ఘర్షణ జరగడంతో పోలీసులు అదనపు బలగాలను దించి అక్కడున్న వారిని చెదరగొట్టారు. అనంతరం ఆ రైతు నిర్మించుకున్న షెడ్డు కొంత భాగాన్ని తొలగించి తొవ్వభౌండరీస్ ను వేశారు. దీంతో రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి భూమిని సాగు చేస్తూ కబ్జాలో మేమే ఉన్నామని అయితే ఇది అధికార పార్టీ నాయకుల అండదండలతో తొలగించారని రైతులు ఆరోపించారు. ఎప్పటికైనా న్యాయం మా వైపు ఉంటుందని అందుకు కోర్టును ఆశ్రయిస్తామని రైతులు మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు.



## సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు



పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న ఎంపీఓ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 09): వర్షాకాలం సమీపించడంతో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రత్యేక అధికారి, ఎంపీఓ కరీం అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులపై తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... అంటువ్యాధులు ప్రబలకుండా మురికి కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్ యాదయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసే సంస్థ ఏబీవీపీ



ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏబీవీపీ నాయకులు

కందుకూరు, మేజర్ న్యూస్ ( జులై 09): విద్యార్థుల సమస్యలపై నిరంతరం కృషి చేసే విద్యార్థి సంస్థ అఖిల భారత విద్యార్థి పరిషత్ అని జిల్లా స్టూడెంట్ ఫర్ సేవా కన్వీనర్ ఆనేగౌని సాయికిరణ్ అన్నారు. జాతీయ విద్యార్థి దినోత్సవం, 76 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం ఏబీవీపీ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనేగౌని సాయికిరణ్... మాట్లాడుతూ 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ప్రారంభించబడిన ఏబీవీపీ నేడు దేశంలోని నలుమూలల వ్యాపించి అన్ని కళాశాల మరియు యూనివర్సిటీ స్థాయిలలో విద్యార్థులను జ్ఞానం శీలం ఏకతను అలవర్చుకొని విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందిస్తుందని, అదేవిధంగా ఏబీవీపీ 76 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యలను సాధన కోసం దేశంలో ప్రతి విద్యార్థికి మంచి విద్యను ప్రభుత్వాలు అందించాలని అలుపెరుగని పోరాటం చేస్తుందని వారు అన్నారు.. దేశభక్తిని పెంపొందించే సంస్థగా 55లక్షల పైగా సభ్యత్వంతో దేశంలో విరజిల్లుతుందన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ఏబీవీపీ ముందంజలో ఉంటుందని,అనుక్షణం స్పందించడంలో మొదటి స్థానం ఏబీవీపీదే ఉంటుందని అన్నారు. జ్ఞానం, శీలం, ఏకత అనే సిద్ధాంతాలతో వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా జాతీయ పునర్నిర్మాణం కోసం ఏబీవీపీ పని చేస్తుందని దేశ భవిష్యత్తును నిర్మాణం చేసే కార్యకర్తల తయారీ కేంద్రంగా ఏబీవీపీ ఉందని అన్నారు. అతిపెద్ద విద్యార్థి సంస్థగా పనిచేస్తూ ప్రస్తుతం ఈ దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా దిక్సుచిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థి నాయకులు, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఢిల్లీ భాను ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ మణికుమార్, అనిల్ కుమార్,రాహుల్,రాజేష్ విష్ణు,అఖిల్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతుంది : కార్యదర్శి శ్రీకాంత్

## ★ మహేశ్వరంలోఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 9): ఏబీవీపీ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని మహానగర కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం జాతీయ విద్యార్థి దినోత్సవం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మహేశ్వరం కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహానగర కార్యదర్శి బి శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక దేశ యువతలో బానిసత్వాన్ని తొలగించి వారిని జాగృతి పరిచేందుకు 1949 జులై 9న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ప్రారంభం అయింది ఈ సంవత్సరానికి 75 వసంతాలు పూర్తి చేసుకోబోతుంది మన సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకెళుతూ విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంచుతూ జాతీయ పుణ్యం నిర్మాణం లక్ష్యంగా ఏబీవీపీ ముందుకు నడుస్తుందిచిట్ట చివరి గ్రామాల నుంచి మహానగరాల వరకు విస్తరిస్తూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఏబీవీపీ ముందుండి పరిష్కరించడంలో ముందుకు సాగుతుంది కళాశాలలో సౌలోతుల గురించి సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలపై యూనివర్సిటీ సమస్యలపై నిరంతరం విద్యార్థి కోసం పని చేస్తూ అనుక్షణం దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని యూనివర్సిటీల్లో విద్యార్థుల మధ్య వైరుధ్యాల సృష్టిస్తున్న దేశ వ్యతిరేకులను అడ్డుకుంటూ నిత్యం స్పందిస్తుంది దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన ఏబీవీపీ నేడు కాశ్మీర్ కన్యాకుమారి వరకు విస్తరిస్తూ 50 లక్షల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ముందుకు సాగుతుంది 75 ఏండ్ల కాలంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఎన్నో సమస్యల పైన స్పందిస్తూ విజయాలు సాధిస్తున్న గొప్ప సంస్థ ఏబీవీపీ సంస్థలో ఎన్నో రకాల విద్యార్థులకు వివిధ ప్లాట్ ఫార్మ్స్ ఏర్పాటు చేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల్లో ఉన్న కళలను వెలికి తీసే దానికోసం సృజన మనదేశంలో చదువుతున్న విదేశీ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే విధంగా డబ్ల్యూఎస్ యు వైద్య విద్యార్థుల కోసం మెడివిజన్ గిరిజన విద్యార్థుల కోసం వనవాసి ఈశాన్య రాష్ట్రాల విద్యార్థుల కోసం ఎస్ఈఐఎల్ పర్యావరణాన్ని రక్షించడం కోసం ★స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ విద్యార్థుల్లో సేవాభావం పెంచేందుకు స్టూడెంట్ ఫర్ సేవ ఐఐటి ఎన్ఐటి విద్యార్థుల కోసం థింక్ ఇండియా విద్యార్థుల్లో ఉన్న కళలను వెలికి తీయడం కోసం రాష్ట్రీయా కళామంచ్ కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో సామాజిక స్పృహ ఈ దేశం పట్ల విద్యార్థుల్లో దేశభక్తిని రగిలిస్తూ జాతీయ పునర్నిర్మాణం అనే మహా యజ్ఞంలో ఎంతోమంది కార్యకర్తలను గొప్ప స్థానాల్లో నిలబెట్టి నేటి ప్రధాని మొదలుగు ఎంతోమంది ప్రజాప్రతిథులను శాస్త్రవేత్తలను వైద్యులుగా విద్యావేత్తలుగా అందించిన సంస్థ ఏబీవీపీ అని,జాతీయ వాద సిద్ధాంతం కోసం కళాశాలలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పడం కోసమై ఎంతోమంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ప్రాణత్యాగం చేసిన సంఘటనలు ఎన్నో కాకతీయ యూనివర్సిటీ లాంటి క్యాంపస్లో జాతీయ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేస్తున్నటువంటి విసి అడ్డుకొని జాతీయ జెండాను తీసివేసి నల్ల జెండా గ్రహిస్తున్న సమయంలో ఏబీపీ కార్యకర్త అయిన సామా జగన్మోహన్ రెడ్డి ఆ సంఘటనను ఎదిరించి జాతీయ జెండా ఎగరవేశాడు దీంతో కక్ష పెట్టుకున్న నరాంతకం నక్సలైట్లు హత్య చేసిన సంఘటన 100 పూర్తి చేసుకున్న ఉస్మానియా యూనివర్సిటీలో మేరెడ్డి చంద్రారెడ్డి అతికిరాతకంగా హతమార్చారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నల్గొండలో ఏచూరి శీనన్న కరీంనగర్ లో రామన్న గోపన్న ఎలక సమ్మిరెడ్డి లాంటి వారు తెలంగాణ ప్రాంతంలో 40 మందికి పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు జాతీయ వాద సిద్ధాంతం కోసం ముందుకు తీసుకెళ్లడం కోసం తమ ప్రాణాలు పోతాయి అని తెలిసి కూడా భయపడకుండా నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని తెలిపారు. నేటితరం వారి స్ఫూర్తితో సంస్థ ఆశయాలను సిద్ధాంతాలను పల్లె పల్లె ఏగుదాం ప్రజాసేవ చేయుధం అంటూ ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరపట్నం జిల్లా కన్వీనర్ సాయి చరణ్ మహేశ్వరం నగర కార్యదర్శి రాఘవేంద్ర మహేశ్వరం నగర సంయుక్త కార్యదర్శి మహేశ్వర నగర్ నాయకులు ,దుర్గ ప్రసాద్ ,సహిద్ ,ధనుష్ ,శ్రీకాంత్ ,ప్రవీణ్ ,ప్రవీణ్ ,అభిలాష్ ,లకాన్ ,ప్రణీత్ ,రోహిత్ ,చరణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పారిజాతకు ఘన సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 09): బడంగ్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు మేయర్ పారిజాత నరసింహారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అంతర్జాతీయ మేయర్ల ఫోరం 2024 అవగాహన సదస్సుకు ఇండోనేషియా వెళ్లి సదస్సును దిగ్విజయంగా పూర్తి చేసుకుని తిరిగి స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం నాడు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసులోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు కార్పొరేషన్ డి ఈ ఈ జ్యోతి మేయర్ ను శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీటర్లు సూర్ణ గంటి అర్జున్, వంగేటి ప్రభాకర్ రెడ్డి,తోట శ్రీధర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, చుక్క శివకుమార్,గూడెపు ఇంద్రసేన,పెద్దబావి సుదర్శన్ రెడ్డి,ముత్యాల లలిత కృష్ణ,బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి,సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, నాయకులు జెనిగ శ్రీనివాస్ యాదవ్, లిక్కీ కృష్ణారెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి,శ్రీశైలం చారి,వీర కర్ణ రెడ్డి,కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై దృష్టి : వెంకటేశ్వర్లు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 9): సైబర్ నేరాల పై దృష్టి సారిస్తామని మహేవ్వరం సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండలంలోని మాన్సాన్ పల్లి చౌరస్తాలో సైబర్ క్రైమ్ , ట్రాఫిక్ పై అవగాహన క ల్పించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....ఆర్థిక నేరాలకు పాల్పడుతన్న వారిపై కఠిన చ ర్యలు తీసుకుంటామనితెలిపారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుండాదాని , పిల్లలకు వాహనాలు ఇస్తే తండ్రుల పై చర్యలు తీసుకుంటామని , ట్రాఫిక్ రూల్ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్‌రెడ్డి ,పోలీసు సిబ్బంది యువజన సంఘుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

## -ముసాలమ్మ వాగు రోడ్డును బాగు చేయించిన మాజీ సర్పంచ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 9) ఃచేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ ప్రజలు, రైతులు, విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు పడుతున్న ఇబ్బందులను మాజీ సర్పంచ్ రాంచెంద్రయ్యగౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు చేయించారు. రావులపల్లి నుండి ఎల్కగూడ వరకు వెళ్లే దారిలో ముసలమ్మ వాగు వద్ద గుమ్ములు వేయించి రోడ్డుకు ఇరువైపులా కాంక్రీట్ దిమ్మెలు కట్టించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ రాంచెంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ.... రావులపల్లి నుండి ఎల్కగూడ, పెద్దమంగళారం, మొయినాబాద్ గ్రామాలకు వెళ్లే ప్రజలకు, రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, గ్రామస్థుల విన్నపం మేరకు రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగిందన్నారు. ముడిమ్యాల గ్రామం నుంచి రావులపల్లి గ్రామం వరకు వీటీ రోడ్డు పాడవడంతో ఆర్టీసీ బస్సు గ్రామానికి రాలేకపోయిందన్నారు. రోడ్డు మరమ్మత్తులు చేయడంతో ఆర్టీసీ బస్సుతో పాటు స్కూల్ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలు సులువుగా సాగిస్తున్నారన్నారు. రోడ్డు మరమ్మత్తులు చేయించడంతో మాజీ సర్పంచ్ రాంచెంద్రయ్యగౌడ్‌ను విద్యార్థులు, రైతులు, గ్రామ ప్రజలు అభినందించారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల సహకార సంఘం డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ ఉపసర్పంచ్ పి.నాగిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కావలి సత్యనారాయణ,బి.కుమార్, పి.హన్మంత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలి

## -బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షులు ఉమాశంకర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 9) ఃకాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షులు ఉమాశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల హామీలపై మంగళవారం చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఎన్నికల హామీల్లో రైతులకు రూ.500 వరి ధాన్యం బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, రైతుబంధు, కౌలురైతులకు, రైతుకూలీలకు ఇస్తానన్న రూ.12వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, దళితమోర్చా అధ్యక్షులు అశోక్, నాయకులు శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, మధుకర్, జయసింహారెడ్డి, దామోదర్, చాకలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ స్థానంలో ఉన్నారనే చెప్పాలి



బాలాపూర్ పోలీసులు సెల్ ఫోన్ పోతే దిగులు అవసరం లేదు... ఏసిపి, సీఐ డి ఐ లు తెలిపారుబాలాపూర్ మేజర్ న్యూస్( జులై 09): ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి పోయిన సెల్ ఫోన్లు ఇట్టే పట్టేస్తున్న తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ స్థానంలో ఉన్నారనే చెప్పాలి.గతంలో సెల్ ఫోన్ పోతే దానిపై ఆశలు వదులుకోవాల్సిందే అని వెంటనే సిమ్ బ్లాక్ చేసి కొత్త ఫోను కొనుక్కునే బాధితులు కానీ ఇప్పుడు ఫోను అనేది సులభంగా మారిందని అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి పోయిన సెల్ ఫోన్లు ఇట్టే పోలీసులు పట్టేస్తున్నారని మహేశ్వరం డివిజన్ ఏసిపి లక్ష్మీ కాంత రెడ్డి బాలాపూర్ సీఐ డి ఐ లు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ....ఈ విషయంలో తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ స్థానంలో ఉన్నారని అదే క్రమంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించబడిన పోగొట్టుకున్న సెల్ ఫోన్లు బాధితులకు వెంటనే అందజేస్తున్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోయిన ఫోన్లో యొక్క ఐ ఎం ఈ ఐ నెంబర్లతో సి ఈ ఐ ఆర్ అప్లికేషన్లు ఎంట్రీ చేసి దర్యాప్తు చేయగా మొత్తం 25 విలువైన ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని బాలాపూర్ డి ఐ మధు తెలిపారు. ఈ యొక్క సెల్ ఫోన్ల విలువ సుమారు ఐదు లక్షల రూపాయల వరకు ఉంటాయని ఆయన చెప్పారు. నిర్ధారణ చేసిన బాధితులకు ఫోన్లను మహేశ్వరం డివిజన్ ఏసిపి లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భూపతి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మధు క్రైమ్ టీం చేతుల మీదగా బాధితులకు అందించారు. పోగొట్టుకున్న ఫోన్లు అసలు దొరుకుతాయి అని బాధితులు అనుకోలేదు కానీ బాలాపూర్ పోలీస్ స్టేషన్లో తిరిగి వారి ఫోన్లు తీసుకోవడం ద్వారా వారు చాలా సంతోషం వ్యక్తపరిచారు. ఏసిపి బాలాపూర్ సీఐ భూపతి డిఐ కి క్రైమ్ సిబ్బందికి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్( జూలై 09): ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఏబివిపి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏబివిపి 76వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వివేకానంద విగ్రహం ఎదుట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఏబివిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబివిపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు గోరటి భరత్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై గత 76 సంవత్సరాలుగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అలుపెరుగని ఉద్యమాలు సాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కారణమై ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిన ఘనత ఏబివిపి కె దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, నాయకులు శివ, సురేష్, నరేష్, అంజి, మల్లేష్, సుమన్, శివచారి, సాయి, అజయ్, సీనియర్ నాయకులు ఎర్రవోలు మహేష్, పాత కోట శ్రీశైలం , వరికుప్పల శ్రీను, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆమనగల్లు సిహెచ్‌సి భవన నిర్మాణానికి భూమిపూజ

★ ముఖ్య అతిథిగా హాజరుకానున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ★నాలుగు మండలాల కూడలిలో 50 పడకల స్థాయితో సిహెచ్‌సి నిర్మాణం పట్ల స్థానికుల హర్షం ★వివరాలు తెలిపిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్( జూలై 09): నాలుగు మండలాల ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు పట్టణంలో శిధిలావస్థకు చేరిన ప్రభుత్వ కమ్యూనిటి హెల్త్ సెంటర్ భవనాన్ని పునఃనిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. ఈ మేరకు పాత భవనాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే కూల్చి నూతన భవన నిర్మాణ పనులకు ఏర్పాట్లు పూర్తిచేయగా బుధవారం ఉదయం 11గంటలకు నిర్వహించే ఈ కమ్యూనిటి హెల్త్ సెంటర్ నూతన భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంఖుస్థాపన చేయనున్నట్లు ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు తెలిపారు. కాగా ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఆమనగల్లు , కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గులతో పాటు సమీప వెల్దండ మండలానికి చెందిన పేద, మధ్యతరగతివర్గాల ప్రజలు దశాబ్దాల కాలంగా శిధిలావస్థకు చేరిన భవనంలో బిక్కు బిక్కుమంటూ వైద్యసేవలు పొందారు. ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి నిధులు విడుదలచేయడంతో పాటు పునఃనిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంతో ఆమనగల్లుతో పాటు సమీప మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విజయ షాపింగ్ కాంప్లెక్స్‌లో చిరు వ్యాపారులకు దుకాణాలు కేటాయించాలి

**– కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 09): కడ్తాల విజయ పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో గత ప్రభుత్వ హాయంలో నిర్మాణం పూర్తయిన షాపింగ్ కాంప్లెక్స్ నేటికి ప్రారంభానికి నోచుకోకపోవడమే కాకుండ చిరువ్యాపారులకు కేటాయించబడకుండ నిరూపయోగంగా మారిందని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 46 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తయి సంవత్సరం పైబడుతున్నా షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాలను వ్యాపారస్తులకు కేటాయించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు విజయ పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో తాజా మాజీ ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో నిర్మింపబడిన షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే ప్రారంభించాలని విజయ పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రాధికకు మంగళవారం స్థానిక చిరువ్యాపారులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి లక్ష్మినర్సింహ్మారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణ సముదాయంలో ఒక దుకాణమును కడ్తాల్ మండల మహిళా సమైఖ్యకు కేటాయించి మిగతా వాటిని చిరు వ్యాపారులకు కేటాయించేలా గతంలో గ్రామపంచాయతి గ్రామసభ ద్వారా ఆమోదింపబడిన తీర్మాణ ప్రతిని మేనేజర్‌కు అందజేశారు. షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే చిరు వ్యాపారులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మేనేజర్ రాధికను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ మాజీ డైరెక్టర్ లాయర్ అలీ, నాయకులు మంగళపల్లి నర్సింహ్మా గురిగల్ల రామచంద్రయ్య,గడ్డం నరేష్ యాదవ్, కేశని బుచ్చయ్య, సిలువేరు కృష్ణయ్య, కంబాలపల్లి సాయిలు, కొప్పు కృష్ణ, ముస్లి మహేష్, కంబాలపల్లి అంజి, రాయికంటి సురేష్,, కాన్గుల నర్సింహ్మా, రాములు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునఃనిర్మాణానికి తోడ్పాటుకై ఎమ్మెల్యే కసిరెడ్డికి గ్రామస్థుల వినతి

★ఆమనగల్లు మండలం పోలెపల్లి దేవరగుట్ట పునఃనిర్మాణానికి గ్రామస్థుల శ్రీకారం ★ఎమ్మెల్యే, దాతలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలంటూ విన్నపాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్( జూలై 09):ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో చేపట్టిన దేవరగుట్ట నందీశ్వర ఆలయ పునఃనిర్మాణానికి తోడ్పాటునందించాలని మంగళవారం గ్రామస్థులు, ఆలయకమిటి సభ్యులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ను కలిసి ఆలయ పునఃనిర్మాణానికి చేయూతనందించాలని కోరినట్లు చెప్పారు. ఈ మేరకు తమవినతిపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని భరోసానిచ్చినట్లు వారు వెల్లడించారు. వినతిపత్రం అందజేసినవారిలో ఆలయకమిటి సభ్యులు, గ్రామస్థులు బాలం ఈశ్వర్, వగ్గు ప్రభాకర్, మారం శ్రీధర్, వగ్గు పెద్ద లాలయ్య, కసిరెడ్డి విజేందర్‌రెడ్డి, దారెడ్డి అంజన్‌రెడ్డి, కొడిగని గణేష్, కొమ్మగొని వెంకటయ్య, మారం వెంకటేష్, సోమరాజు శ్రీరాములు, వగ్గు జంగయ్య, శంషాబాద్ బాబు, జంతుక వెంకటయ్య, కేతావత్ పత్యా నాయక్, వరికుప్పల లక్ష్మయ్య, గండికోట నర్సింహ్మా, కొడిగని వెంకటయ్య, గుద్దటి చంద్రమౌళి, వగ్గు అంజయ్య, కొడిగని శ్రీశైలం, వగ్గు వెంకటయ్య, కొడిగని వెంకటయ్య, వగ్గు లింగయ్య, వరికుప్పల మల్లేష్, ఓర్సు శ్రీకాంత్, కేతావత్ నరేష్ తదితరులున్నట్లు వారు వివరించారు.

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన మున్సిపల్ పాలకవర్గం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్( జూలై 09): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటి పాలకవర్గం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు కౌన్సిలర్లు, కమీషనర్‌తో కలిసి స్థానిక మాడ్గుల రోడ్డులో ప్రధాన రహదారి వెంట వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వసంత, కౌన్సిలర్స్ చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, దుడ్డు కృష్ణ, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రాగ్యానాయక్



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జులై 09) : తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా మల్ రెడ్డి రాం రెడ్డి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం తుర్కయంజాల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాగ్యానాయక్ మల్ రెడ్డి రాం రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరంతరం విద్యార్థి సమస్యలపైనే పోరాటం

- జ్ఞానం, శీలం, ఏకత నినాదం - విద్యార్థులలో ర్యాలీ
- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంత గోని శివ కృష్ణ



యాచారం మేజర్ న్యూస్ (జులై 09): ఏబీవీపీ విద్యార్థి సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నిరంతరం విద్యార్థి సమస్యల పైన పోరాటాలు నిర్వహించిందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగోని శివ కృష్ణ అన్నారు. మంగళవారం అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో మాల్ కేంద్రం వద్ద భారత్ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్వ దినోత్సవం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఘనంగా వేడుకలను నిర్వహించారు. విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా 1948 జులై 9న ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఐదుగురు విద్యార్థులతో ఏబీవీపీ ఏర్పాటు చేయడం జరిగింది .అదేవిధంగా ఏబీవీపీ నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల విద్యార్థుల సమస్యలతో పాటు సమాజంలో జరిగే అన్యాయాన్ని నిరంతరం వ్యతిరేకిస్తూ విద్యార్థుల కోసం సమాజం కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటుంది అని అన్నారు. జ్ఞానం, శీలం ఏకత అనే నిదానంతో ఇప్పటికీ విద్యార్థులను చైతన్యం చేసి విద్యార్థి సంఘాన్ని దేశస్థాయికి ఎదిగిందని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో మహానగర కార్యవర్గ సభ్యులు సందీప్, అర్జున్,వంశ్,రాఘవ్,సిద్దు,గణేష్,వశి ,శివ,పూర్వ కార్యకర్తలు నరేదర్ గౌడ్, ఐలేష్,

**వర్షాకాలంలో అంటూ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**





శంకరపల్లి మేజర్ న్యూస్( జూలై 9 ప్రజలు వర్షాకాలంలో అంటూ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం రోజున వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వేయకూడదని సూచించారు. మున్సిపాలిటీ వాహనాల్లోని చెత్తను వేయాలని అన్నారు. వర్షపు నీరు, మురుగునీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రేవతి, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, టీఎంసీఆర్ అనూష, ఆశా వర్కర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**దశలవారీగా వార్డును అభివృద్ధి చేస్తా : కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్**



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జులై 09) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 19వ వార్డులోని అన్ని కాలనీలో సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని ,వార్డును మున్సిపాలిటీలోనే ఆదర్శమైన వార్డుగా తీర్చిదిద్దుతామని స్థానిక వార్డు కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం వార్డులోని సుభాష్ నగర్ కాలనీ, ఈస్ట్ సూరజ్ నగర్ కాలనీ లో 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కవిత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి సహకారంతో తమ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి సుధాకర్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, రాయబండి వెంకటేష్ చారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.